# Vizag port handles 82.62 MT of cargo in the financial year

**The Hindu Bureau**
VISAKHAPATNANM

Visakhapatnam Port Authority (VPA) handled 82.62 MT of cargo during the financial year 2024-25, according to a release here on Tuesday. The port witnessed increased volumes across key cargo segments including crude oil, manganese ore, bauxite, rice and general cargo.

The Port chairman M. Angamuthu said, "This record cargo throughput is a testament to the relentless efforts of our workforce and efficient cargo evacuation strategies. VPA will continue to focus on infrastructure development, digitalisation and green port initiatives to enhance service quality and capacity."

The chairman further said that the Port is also progressing with strategic projects such as the deepening of inner channel and mechanisation of berths with PPP.

# సరకు రవాణాలో మరో మైలురాయి

## గతేడాది రికార్డును అధిగమించిన 'వీపీఏ'



వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ పోర్టు అథారిటీ (వీపీఏ) 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటీ) సరకు రవాణాతో మరో మైలురాయిని అధిగమించింది. గత ఆర్థిక సంవత్సరంలో 81.09 ఎంఎంటీ సరకు రవాణా చేసింది. ప్రపంచ వాణిజ్య రంగంలో మార్పులు, మౌలిక వసతుల అంశాల్లో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ విశాఖ పోర్టు తన ప్రత్యేకత చాటుకుని కొత్త రికార్డు నెలకొల్పిందని పోర్టు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పోర్టు ఉద్యోగులకు, టెర్మినల్ ఆపరేటర్లకు, భాగస్వామ్య ప్రతినిధులకు, వాణిజ్యసంస్థ ప్రతినిధులకు పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు అభినందనలు తెలిపారని పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

# VPA Handles Record 82.6 MT Cargo

Andhra Pradesh

K.M.P. PATNAIK

1 April 2025 9:12 PM

he achievement underscores the port's commitment to operational excellence, customer-centric approach, and its pivotal role in driving economic growth and trade facilitation in the region, said a VPA release on Tuesday.



The Visakhapatnam Port Authorities (VPA) have achieved a milestone by handling 82.62 million tonnes (MT) of cargo during 2024-25 fiscal. (Representational Image: DC)

# కార్గో హ్యాండ్లింగ్‌లో విశాఖ పోర్టు రికార్డు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ టన్నుల కార్గోను హ్యాండ్లింగ్ చేసి కొత్త రికార్డు నెలకొల్పింది. గత ఆర్థిక సంవత్సరంలో 81.09 మిలియన్ టన్నులు హ్యాండ్లింగ్ చేయగా, దానిని ఈసారి అధిగమించింది. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్, పెట్రోలియం ఆయిల్ అండ్ లూబ్రికెంట్లు, మాంగనీస్, బాక్సైట్, బియ్యం, జనరల్ కార్గోలో అధిక వృద్ధిని నమోదు చేసిందని పోర్టు చైర్మన్ అంగముత్తు తెలిపారు.

# సరుకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

## 2024-25లో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నులు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం పోర్టు అథారిటీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌తో మరో కీలక మైలురాయిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణాను అధిగమించి నూతన రికార్డును నెలకొల్పింది. ప్రపంచ వాణిజ్య రంగంలో మార్పులు, మౌలిక వసతులలో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ సరుకు రవాణాలో దేశంలో మేజర్ పోర్టులో తన ప్రత్యేకతను కొనసాగించింది. ప్రత్యామ్నాయ సరుకులపై దృష్టి, ఆధునీకృత మౌలిక సదుపాయాలు, వాణిజ్య భాగస్వాములతో సమన్వయం వంటి వ్యూహాత్మక చర్యల కారణంగా పోర్టు పనితీరు మరింత మెరుగైంది. కార్గో విభాగాలైన క్రూడ్, మ్యాంగనీస్ ఓర్, బాక్సైట్, రైస్ మరియు జనరల్ కార్గోలో అధిక వృద్ధిని నమోదు చేయడం ద్వారా, తూర్పు తీరంలోని ప్రధాన గేట్‌వేగా విశాఖ పోర్టు తన స్థాయిని మరింత బలోపేతం చేసుకుంది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు... ఉద్యోగులు , టెర్మినల్ ఆపరేటర్లు, స్టాక్‌హోల్డర్లకు అభినందనలు తెలిపారు. 'ఈ రికార్డు కార్గో హ్యాండ్లింగ్ మా సిబ్బంది అంకిత భావానికి, సమర్థవంతమైన వ్యూహాలకు, స్టాక్‌హోల్డర్ల మద్దతుకు నిదర్శనమని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటలైజేషన్ మరియు గ్రీన్ పోర్ట్ పనితీరును మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తాం' అని ఆయన పేర్కొన్నారు. పోర్టు ప్రస్తుతం ఇన్నర్ ఛానెల్ లోతు పెంపు, పీపీపీ మోడల్‌లో బెర్త్‌ల మెకానైజేషన్, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి, షోర్ పవర్ ఫెసిలిటీ, ఒక మిలియన్ చెట్లు నాటే లక్ష్యంతో గ్రీన్ పోర్ట్ కార్యక్రమాలు వంటి కీలక ప్రాజెక్టులపై దృష్టిపెట్టినట్లు చెప్పారు.వివరాలను పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ మీడియాకు అందజేశారు.



# సరుకు రవాణాలో పోర్టు నూతన రికార్డు

**విశాఖపట్నం(ఎరుకన్యూస్):** విశాఖపట్నం పోర్టు అథారిటీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌తో మరో కీలక మైలురాయిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణాను అధిగమించి ఈ నూతన రికార్డును నెలకొల్పింది. తద్వారా సరుకు రవాణాలో దేశంలో మేజర్ పోర్టులో తన ప్రత్యేకతను నిలుపుకుంది.ప్రపంచ వాణిజ్య రంగంలో మార్పులు, మౌలిక వసతులలో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, పోర్టు తన ప్రత్యేకతను కొనసాగించింది. ప్రత్యామ్నాయ సరుకులపై దృష్టి, ఆధునీకృత మౌలిక సదుపాయాలు, వాణిజ్య భాగస్వాములతో సమన్వయం వంటి వ్యూహాత్మక చర్యల కారణంగా పోర్టు పనితీరు మరింత మెరుగైంది. ముఖ్యమైన కార్గో విభాగాలైన క్రూడ్, పఎల్ మ్యాంగనీస్ ఓర్, బాక్సైట్, రైస్, మరియు జనరల్ కార్గోలో అధిక వృద్ధిని నమోదు చేయడం ద్వారా, తూర్పు తీరంలోని ప్రధాన గేట్‌వేగా విశాఖ పోర్టు తన స్థాయిని మరింత బలోపేతం చేసుకుంది.పోర్టు చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, పోర్టు ఉద్యోగులు , టెర్మినల్ ఆపరేటర్లు, స్టేక్‌హోల్డర్లు, మరియు వాణిజ్య సముదాయానికి అభినందనలు తెలిపారు. ఈ రికార్డు కార్గో హ్యాండ్లింగ్ మా సిబ్బంది అంకిత భావానికి, సమర్థవంతమైన వ్యూహాలకు, మరియు స్టేక్‌హోల్డర్ల మద్దతుకు నిదర్శనమని అన్నారు. మేము మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటలైజేషన్, మరియు గ్రీన్ పోర్ట్ పనితీరును మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ రికార్డు స్థాయి కార్గో హ్యాండ్లింగ్‌తో, విశాఖపట్నం పోర్టు అథారిటీ భారత ప్రభుత్వ పోర్ట్ ఆధారిత అభివృద్ధి లక్ష్యాన్ని నెరవేర్చేందుకు మారీటైం ఇండియా విజన్ 2030 ప్రకారం ముందుకు సాగుతోంది.

# సరుకు రవాణాలో విశాఖపోర్టు రికార్డు

## ఉద్యోగుల సేవలను అభినందించిన పోర్టు చైర్మన్

**విశాఖపట్నం,ఆంధ్రప్రభ:** విశాఖ పోర్టు అథారిటీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌తో మరో కీలక మైలురాయిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణాను అధిగమించి ఈ నూతన రికార్డును నెలకొల్పింది. తద్వారా సరుకు రవాణాలో దేశంలో మేజర్ పోర్టు లో తన ప్రత్యేకతను నిలుపుకుందని పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు తెలిపారు. ప్రపంచ వాణిజ్య రంగంలో మార్పులు, మౌలిక వసతులలో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, పోర్టు తన ప్రత్యేకతను కొనసాగించిందని, ప్రత్యామ్నాయ సరుకులపై దృష్టి, ఆధునీకృత మౌలిక సదుపాయాలు, వాణిజ్య భాగస్వాము లతో సమన్వయం వంటి వ్యూహాత్మక చర్యల కారణంగా పోర్టు పనితీరు మరింత మెరుగైం దన్నారు. ముఖ్యమైన కార్గో విభాగాలైన క్రూడ్, మ్యాంగనీస్ ఓర్, బాక్సైట్, రైస్, జనరల్ కార్గోలో అధిక వృద్ధిని నమోదు చేయడం ద్వారా, తూర్పు తీరంలోని ప్రధాన గేట్‌వేగా విశాఖ పోర్టు తన స్థాయిని మరింత బలోపేతం చేసుకుందన్నారు.ఈ నూతన రికార్డు సాధనకు కృషి చేసిన పోర్టు ఉద్యోగులు , టెర్మినల్ ఆపరేటర్లు,స్టేక్‌హోల్డర్లు,వాణిజ్య సముదాయానికి అభినందనలు తెలిపారు. విశాఖ పోర్టులో మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి,గ్రీన్‌పోర్టుపనితీరును మెరుగుపర్చేందుకు నిరంతరం కృషి చేస్తామ న్నారు. ప్రస్తుతం పోర్టు అభివృద్ధి పనుల్లో భాగంగా ఇన్నర్ ఛానెల్ లోతు పెంపు, పీపీపీ మోడల్‌లో బెర్త్ మెకానైజేషన్, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి, షోర్ పవర్ ఫెసిలిటీ, ఒక మిలియన్ చెట్లు నాటే లక్ష్యంతో గ్రీన్ పోర్ట్ కార్యక్రమాలు వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. ఈ రికార్డు స్థాయి కార్గో హ్యాండ్లింగ్‌తో విశాఖపట్నం పోర్టు అథారిటీ భారత ప్రభుత్వ పోర్ట్ ఆధారిత అభివృద్ధి లక్ష్యాన్ని నెరవేర్చేందుకు మారీటైం ఇండియా విజన్ 2030 ప్రకారం ముందుకు సాగుతోందన్నారు.